గురువులు.. సమాజ మార్గదర్శకులు



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు



కదిరి అర్బన్: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: దేశ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషిస్తారని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి కేక్‌ను కట్ చేసి బహుమతులు అందించారు. పాఠశాల డైరెక్టర్లు సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కాంతి నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సంజీవయ్య, మండల ఉత్తమ ఉపాధ్యాయులు రిటైర్డ్ హెచ్‌ఎం నాగేంద్ర, గోపాల్, ఉపాధ్యాయురాలు సుశీల, దేవమనిని ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి, ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్‌నాయక్ ఘనంగా సన్మానించారు.

శ్రీసాయి డిగ్రీ కళాశాలలో...

పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, ప్రిన్సిపాల్ ఫణికుమార్ ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాలాచార్యులు, పాఠశాల హెచ్‌ఎం శైలజ రిటైర్డ్ హెచ్‌ఎం యజ్ఞన్న, రిటైర్డ్ డైట్ లెక్చరర్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రంగప్ప, నాగభూషణంను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

లయోలా పాఠశాలలో..

పట్టణంలోని లయోలా పాఠశాలలో కరస్పాండెంట్ శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో పుట్టపర్తి ఈశ్వరమ్మ హైస్కూల్ రిటైర్డ్ ఉపాధ్యాయులు మల్లికార్జున, దేవేంద్రగుప్త, సత్యనారాయణలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నూర్జహాన్, మేరి వరకుమారి, లతా, కరుణ, శారద, పార్థసారథి, పెద్దారెడ్డిలను రోటరీక్లబ్ సభ్యులు జయసింహా, నాగభూషణ, రమేష్‌బాబు, నరేంద్రరెడ్డి, ప్రసన్నకుమార్, కొండయ్యలు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిటైర్డ్ అధ్యాపకులు బి.కృష్ణయ్యను కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎన్పీకుంట: సమాజానికి గురువులే మార్గదర్శకులని ఎంఈఓ గోపాల్ నాయక్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్టీయూ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి, ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర భాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యతో పాటు సమాజంలో జరిగే మంచి, చెడులపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీషారెడ్డి, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, గంగాధర్, మురళీ, రహీం, ఖాశీం, లాలూసాబ్, రమణయ్య, రామాంజులు యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, రామ్మోహన్, జ్యోతి, వరలక్ష్మి, షఫీ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధకృష్ణన్ అని ఎంఈఓ కృష్ణానాయక్ పేర్కొన్నారు. గురువారం ఎంఈఓ కార్యాయలం, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్షర పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, రమణారెడ్డి, రమేష్ కుమార్, ఖాదర్‌బాషా, రామసుబ్బయ్య, షరీనా, లక్ష్మి పాల్గొన్నారు.

తనకల్లు: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓలు లలితమ్మ, కళ్యాణి మాట్లాడుతూ.. సమాజంలో ఎన్ని వృత్తులున్నా ఉపాధ్యాయ వృత్తికున్న గౌరవం మరే వృత్తికి లేదన్నారు. తల్లి, తండ్రి తరువాత అంతటి స్థానం ఉపాధ్యాయుడికి మాత్రమే ఉందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న స్పేస్ కళాశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. పలువురు ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రతిభావంతులైన విద్యార్థులను దుశ్శాలువా, ప్రశంసాపత్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురికి అలరించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే డా.కడపల మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి డా.పద్మిని, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధి, జనసేన కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, హరీష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ పాల్గొన్నారు.

తలుపుల: స్థానిక ఆర్డీటీ ఆఫీస్‌లో గురువారం ఏటీఎల్ లక్ష్మన్న ఆధ్వర్యంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రాముడు-2, బాషా, ఎస్టీఎల్ రాంప్రతాప్ రెడ్డి, ఆర్డీటీ సిబ్బంది లక్ష్మన్, హనినాథ్, గంగాదర్, శ్రీదేవి, నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లమాడ: స్థానిక ఆర్‌డీటీ ఏరియా కార్యాలయంలో మండల విద్యాధికారి-1 వేమనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏ.రమేష్ బాబు, ఎం.రంగేనాయక్, ఇ.పోతులయ్య, జి. సరస్వతమ్మ, జె.అనురాధ, ఎం. కిరణ్‌కుమార్, ఎం. శారదా బాయిలను ఘనంగా సత్కరించారు.

ఓడీచెరువు: దేశ స్థితిగతులను మార్చగల సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయ వృత్తికే సాధ్యమని విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ ఫకృద్దీన్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన్ స్కూల్‌తో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను సన్మానించారు.

పుట్టపర్తి టౌన్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల్లో ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గురువులను సన్మానించారు. పుట్టపర్తి పట్టణంలో సాయిసదన్‌లో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించి గురువులను సన్మానించారు.

తాడిమర్రి: స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయం ఉపాధ్యాయులను గురువారం స్టేట్ బ్యాంక్ అధికారులు సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కేజీబీవీలో ప్రిన్సిపాల్ వాణిశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బ: స్థానిక ఎమ్మార్సీలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు ఎం.కవిత,(దొరిగిల్లు) ఈ.శోభ (హుస్సేన్ పురం) ఆర్. వసుంధర (బి.కొట్టాల)డి. నారాయణస్వామి(ఏబీపల్లి తండా)డి.నరసింహులు (గుడ్డంపల్లి తండా) ఎస్. బాలాజీ(కోటిరెడ్డిపల్లి) కె.చంద్రశేఖర్ (సిరిగారిపల్లి) ఎం.బాబ్జాన్ (సీఆర్‌ఎంటీ)లను ఘనంగా సన్మానించారు. ఎంఈఓలు కిరణ్మయి, రమణప్ప, ఉపాధ్యాయులు ఫకృద్దీన్, ఈశ్వరయ్య, సత్యనారాయణ, కుమార్, రఫీ, గౌడ్, అనుపమ, శ్రీలక్ష్మి, పుష్ప, రాజేశ్వరి, ఉమారాణి, నూర్జహాన్, గంగరాజు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మున్సిపల్ పరిధిలోని బ్లూమూన్ పాఠశాలలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్, సెక్రటరీ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయుడు సురేంద్రరెడ్డి, ప్రిన్సిపాళ్లు వెంకటరెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల, శ్రీజ్యోతి హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలో ప్రిన్సిపాల్ దేవరకొండ మాధవి, ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సీనియర్ ఉపాధ్యాయులు మదనాపు కొండన్న, ఉత్తమ ఉపాధ్యయులు ధనలక్ష్మీ, నరసింహమూర్తిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నాగపెద్దిరాజు, వెంకటపతి శంకరయ్య, కాటమయ్య, ఆదెప్ప, రమేష్, అనిల్, లక్ష్మీ, ధనలక్ష్మీ, పరశురాం, ధనలక్ష్మీ, షమీల, ఉమాదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాలాచార్యులు



తనకల్లులో ఎంఈఓలను సత్కరిస్తున్న ఉపాధ్యాయినులు



నల్లమాడ: ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

క్లుప్తంగా

10 నుంచి 'పొలం పిలుస్తోంది'



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి అర్బన్: ఈనెల 10 నుంచి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తన నివాసంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను లాభసాటిగా మార్చేందుకు ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ప్రత్యామ్నాయ పంటల పథకంలో రైతులకు ఉలవ విత్తనాలు 80 శాతం సబ్సిడీతో ఇస్తారని ఏడీఏ సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఏఓలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం



మాల్యవంతంలో శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగిస్తున్న గ్రామస్తులు

బత్తలపల్లి: మాల్యవంతం గ్రామంలో గురువారం శ్రీకృష్ణుడి విగ్రహ గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కొలాటం, భజనల నడుమ ఊరేగింపు కొనసాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. త్రైతసిద్ధాంత-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మాల్యవంతం కమిటీ అధ్యక్షుడు మాలపాటి సూర్యనారాయణ, సభ్యులు పత్తిపాటి రంగానాయుడు, బాలిరెడ్డి, సాయి కిరణ్, గోనుగుంట్ల లోకేష్, కుంటాల సూరి, లక్ష్మీనారాయణ ఆచారీ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



చిన్నవీరప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బయపరెడ్డి

బత్తలపల్లి: ఈదుల ముష్టూరు పంచాయతీ పరిధిలోని కొట్టాల(బీసీ కాలనీ)కి చెందిన వైఎస్సార్‌సీపీ నేత తలారి చిన్నవీరప్ప(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతునికి భార్య పుల్లమ్మతో పాటు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమాచారం అందుకున్న వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, మాజీ సర్పంచు చెడిపోతుల గోపీనాథ్, మండల ఉపాధ్యక్షులు కోటి సురేష్, ఎస్సీ సెల్ నాయకులు అక్కిం ముసలప్ప, చెడిపోతుల నరసప్ప, వెంగప్ప, సోముశేఖర్ తదితరులు చిన్నవీరప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పర్వీన్‌భాను

ఓడీచెరువు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పర్వీన్‌భాను మాట్లాడుతూ కొందరు అధికారుల పనితీరులో చిత్తశుద్ధి కనిపించడంలేదన్నారు. ఇప్పటికైనా పనితీరు మార్చుకొని పరస్పరం సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




పుట్టపర్తి సమీపంలోని మంగళకర విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు(శాంతి నగర్ స్కూల్ ధర్మవరం),



సుధాకర్, హైస్కూల్, కేశాపురం (కొత్తచెరువు)



మహ్మద్ ఇసాక్, హైస్కూల్, బుక్కపట్నం



ఎం చంద్రశేఖర్, బండ్లపల్లి హైస్కూల్ (కొత్తచెరువు)



చంద్రశేఖర్, యూపీ స్కూల్ నార్శింపల్లి (బుక్కపట్నం)



అరుణదేవి (ముదిగుబ్బ)

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



తాడిమర్రిలో ఉత్సవాల నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్యామరావు

తాడిమర్రి: మండలవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామరావు గణేష్ ఉత్సవ కమిటీలకు సూచించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో గురువారం ఆయన ఎస్‌ఐ నాగస్వామితో కలిసి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు, దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులు, రస్తాల్లో ఉత్సవ పందిళ్లు వేయకూడదన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఎస్‌ఐలు వన్నప్ప, సూర్యనారాయణరాజు, హెచ్‌సీలు నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల రాకపోకల బంద్

ధర్మవరం అర్బన్: పట్టణంలో వినాయక ఉత్సవాల నేపథ్యంలో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారంమధ్యాహ్నం వరకు పీఆర్‌టీ సర్కిల్ నుంచి అంజుమన్ సర్కిల్ వరకు వాహనాల రాకపోకలు బంద్ చేస్తున్నామని వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. ప్రజలు, వాహనచోదకులు సహకరించాలని కోరారు.

ఎన్పీకుంట: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ శ్రీధర్, తహసీల్దార్ నరేంద్రకుమార్ సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కమిటీలదే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు.

తలుపుల: మండలంలో వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ దిలీప్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పండుగ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకునే వారు పర్మిషన్ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గుర్రప్ప పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

చెన్నేకొత్తపల్లి: వినాయక చవితి పండుగ పురస్కరించుకుని వినాయక మంటపాలను ఏర్పాటు చేసుకునే వారి కోసం ప్రత్యేకంగా సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకొచ్చినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక మంటపాలు ఏర్పాటుకు అగ్నిమాపక, విద్యుత్, గ్రామ పంచాయతీ, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ప్రతం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నిరభ్యంతర పత్రం కోసం అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించిందన్నారు. 7995095800 అనే నంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని మెసేజ్ పంపాలన్నారు. వెంటనే వినాయక మంటపాల ఏర్పాటుకు సంబంధించిన విధి విధానాలు వస్తాయని పేర్కొన్నారు. వివరాలను నమోదు చేసిన అనంతరం అధికారులు వాటిని పరిశీలించి నిరభ్యంతర పత్రం అందజేస్తారన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం



గంగినేపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి: ప్రజలు నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుందని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. గురువారం మండల పరిధిలోని గంగినేపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో బీపీ, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారిని పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. రాత్రి సమయంలో దోమకాటుకు గురికాకుండా వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. లేదా దోమతెరలను తప్పనిసరిగా వాడాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటనారాయణ, సీహెచ్‌ఓ ఐశ్వర్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎం కృష్ణవేణి, ఆశావర్కర్లు రాజేశ్వరి, పెద్ద రాజేశ్వరి, 104 సిబ్బంది సాయికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని రజాపురం గ్రామ శివారులో ఉన్న పంట పొలాల్లో చంద్రశేఖర్ అనే యువకుడు గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఉప్పలపాడుకు చెందిన చంద్రశేఖర్ రజాపురం గ్రామ శివారులోని పంట పొలాల్లో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం చంద్రశేఖర్‌ను అనంతపురం తరలించారు. కాగా చంద్రశేఖర్ ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయ సిబ్బంది విరాళం

ప్రశాంతి నిలయం: విజయవాడలోని వరద ప్రభావిత బాధితులను ఆదుకునేందుకు రొద్దం మండల సచివాలయ సిబ్బంది ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాన్ని అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్‌ను కలిసి కలెక్టర్ టీఎస్ చేతన్‌కు రూ.27 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.

కేసు నమోదు

కదిరి అర్బన్: మండల పరిధిలోని గట్ల వద్ద ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న రెండు ఆటోలను గురువారం పోలీసులు తనిఖీ చేశారు. డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ మోహన్ తెలిపారు. ఆటో డ్రైవర్లు ఓవర్‌లోడ్‌తో ప్రయాణికులను తరలించడం చట్టరీత్యా నేరమన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రత్యామ్నాయ విత్తనాలకు రిజిస్ట్రేషన్

బత్తలపల్లి: మండలంలో ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఓ ఓబిరెడ్డి రైతులకు సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ 80 శాతం సబ్సిడీ పోను ఉలవ(10 కేజీలు) రూ.174, పెసలు(4 కేజీలు) రూ.104, అలసంద(పది కేజీలు) రూ.226 చెల్లించాలని పేర్కొన్నారు.

12 నుంచి క్రీడా పోటీలు

కదిరి అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 12 నుంచి 13వ తేదీ వరకూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తునట్లు హెచ్‌ఎం వెంకటాచలం గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 12న అండర్-14, 17 విభాగంలో బాలికలకు, 13న బాలురకు ఖోఖో, వాలీబాల్, షటిల్, కబడ్డీ, చెస్ పోటీలు ఉంటాయన్నారు. అలాగే స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 17వ తేదీన బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, కేజీబీవీ, ఏపీటీడబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

తాడిమర్రి: తాడిమర్రి, నిడిగల్లు తదితర గ్రామాల్లో గురువారం బీజేపీ ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా గంగులకుంట గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 6000 మందికి సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎస్సీ పోతలయ్య, నాయకులు రామ్మోహన్, చంద్ర, నిడిగల్లు సీ.రామాంజినేయులు, సీ.దినేష్‌బాబు, డీ.రామాంజినేయులు, పార్థ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం

తాడిమర్రి: తమ సమస్యలను పరిష్కంచకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక మద్దులచెర్వు వద్ద మండలంలోని కార్మికులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మిక సంఘం నాయకులు ఎం.సతీష్, పీ.తిరుపాల్, కే.పెద్దఓబిలేసు, టీ.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్(ఏపీఎస్ఎఫ్) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏపీఎస్ఎఫ్ ధర్మవరం మండలాధ్యక్షుడిగా స్వామి, కార్యదర్శిగా దినేష్, ఉపాధ్యక్షులుగా కార్తీక్, సహాయ కార్యదర్శులుగా సాయిచరణ్, హాజీ, శివశంకర్, భరత్, మైకిల్, పృధ్విరాజ్, నరేంద్ర ఎన్నికయ్యారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని వారు తెలిపారు.